


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు 11


## డా. బి.ఆర్. అంబేద్కర్‌కు

# ఘనంగా నివాళులు



### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి -డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమ వారం ట్యాంక్‌బాండ్‌వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి,చిత్ర పటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర మంత్రులు దామోదరం రాజనర్సింహ్మా,పొన్నం ప్రభాకర్‌లు ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎం.పి. ఎం. అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎం.పి.అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తోపాటు పలువురు ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులు, అభ్యుద యవాదులు తదితరులు పాల్గొని,డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని రామారావు నగర్, పర్వత్ నగర్, శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో డివిజన్ ఎస్‌సిసెల్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, నరసింహా, ప్రకాష్, పి.శివ, యేసు రత్నం, కృష్ణ, సతీష్, తడెం కృష్ణ, జీవరత్నం, యాది తదితరులు పాల్గొన్నారు.



### జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా

# 11వ రోజు పాదయాత్ర




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలోని 20వ డివిజన్లలో జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 11వ రోజు పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మిగతా 2లో

## జలమండలిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జల మండలి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 ఏప్రిల్ సోమవారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మిగతా 2లో

# జలమండలిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**మొదటిపేజీ తరువాయి...** ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జల మండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ లు జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన కొన్ని వర్గాల ప్రజలకే కాదు.. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని వివరించారు. రాజకీయ నాయకుడిగా, ఆర్థిక వేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన మన దేశానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈడీ మాట్లాడుతూ.. రాజ్యాంగం వల్లే అన్ని వ్యవస్థలు సక్రమంగా నడుస్తున్నాయన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ రూపొందించిన జీవించే హక్కు, చదువుకునే హక్కు లాంటి వల్లే.. చాలా మంది మెరుగైన జీవితాన్ని జీవిస్తున్నారని చెప్పారు. మనమంతా ఆయన చూపిన పథంలో నడవాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త సీజీఎం పద్మజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈఎన్‌సీ- ఆపరేషన్స్ -2 డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ -1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సీజీఎంలు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రభు, నాగేందర్, నారాయణ, సుజాత, జీఎంలు, జలమండలి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్న ప్రజలు

★ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి







జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వక్తలు పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలందరూ పండుగ వాతవరణంలా జరుపుకున్నారు. వాడవాడల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహలకు నాయకులు, ప్రజలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీనగర్‌లోని మున్సిపల్ కార్యలయం వద్ద ఉన్న మహనీయుల విగ్రహలకు అధికారులు, పోలీసులు, మాజీ మేయర్లు మేకల కావ్య, దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ , మాజీ కార్పోరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఈసందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని, ఆంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈవేడుక కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్, వివిధ పార్టీల సీనియర్ నాయకులు డాక్టర్ రాజశేఖర్, కల్లెపల్లి సదానంద్, కారింగుల శంకర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్,రమేష్‌చారి, బడిద వెంకటే ష్, యాకస్వామి, ప్రకాష్, సురేందర్, పర్సరాములు, పాము బుచ్చయ్య, సురేష్, ముకుందం, రాజు, నర్సింలు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ చౌరస్తావద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్, బిజెవైఎమ్ ప్రసిడెంట్ భాను, బీజేపీ నాయకులు నార్లపురం శ్రీనివాస్, నాగరాజు, పూజారం తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్‌: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం విజయనగర్‌కాలనీలోని జన్మభూమి మహిళా మండలి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు,టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## భావి భారత దర్శినికుడు అంబేద్కర్

**కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్**



చార్మినార్, మేజర్ న్యూస్:భావి భారత దర్శినికుడు మన భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అంబేద్కర్ అని బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. స్వతంత్ర భారతావని సామాజిక స్వరూపాన్ని అవగతం చేసుకొని భావిభారతం ఎలా ఉండాలో రాజ్యాంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దర్శనీకుడు, ముందు తరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు అన్నం కృష్ణ, మామిడి సుధాకర్, మాదిరి ప్రవేందర్, మామిడి శ్రీధర్, మంద బాబూలాల్ ఆధ్వర్యంలో జరిగినవి ఈ వేడుకలలో భాంగా బహదూర్పురా నియోజకవర్గంలోని కిషన్ బాగ్ డివిజన్లో గల నంది ముసలైగూడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులిపాటి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయనత ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాంకితం అవుతుంది అని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రామనవమి సందర్భంగా రాజస్థాన్ లో ఒక్క దళిత నేత తిలక్ రామ్ రామాలయాన్ని దర్శించుకున్నందుకు అక్కడి భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే జ్ఞాందేవ్ అహుజా ఎంతో దుర్మార్గంగా ఆ గుడిని శుద్ధి చేయాలి అని చెప్పి గంగా జలంతో ఆ గర్భగుడిని శుద్ధి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దళితుల చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణ ఛట్టం తీసుకొచ్చి దేశంలోని ఏ రాష్ట్రం చేయని రీతిలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ చేయడం సంతోషమన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్కార్ తీసుకొన్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బాణాసంచాలు పేల్చి, మిఠాయి పంచుకుంటూ సంబరాలు చేసుకన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన వన్ మెన్ కమిషన్ సభ్యులు షమీమ్ అఖ్తర్సూచించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ మంత్రుల సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదరం రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఆమోదం తో ఈ చట్టం రావడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ జి. కన్నయ్య లాల్, మీర్ మహమ్మద్, నసీర్ ఫారూకీ, కృష్ణ, సుధాకర్, ఇక్బాల్, జబ్బార్, ముజాహిద్ హుస్సేనీ, గులాం నబి, అక్బర్, శ్రీకాంత్, అరవింద్, అనిత, సువర్ణ, అహ్మద్, బారి, హమీద్ ఉద్దీన్, మఖ్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 11వ రోజు పాదయాత్ర

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్మమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారన్నారు. రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, రఫియా, హర్యానాయక్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమరాజు, వీరబాబు, నారాయణరెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, పితాని శ్రీనివాస్ రావు, పంగా శ్రీనివాసరావు, ఫణి, రాజిరెడ్డి, మల్లికార్జున్, రమేష్ నాయక్, కృష్ణ నాయక్, శంకర్ నాయక్, కేతావత్ రమేష్ నాయ, గోవింద్, బలరాం, సాయిరాజ్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), వర్మ రాజు, ఆలేటి శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, కోటేశ్వరి, మౌలేశ్వరరావు, సత్తిరెడ్డి, సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, గౌస్, బాలకృష్ణ, శ్రీనివాస్ (ఆటో), కిషోర్, నాగభూషణం, సురేంద్రబాబు, రామానాయుడు, ఆంజనేయులు, మహిపాల్, వీరబాబు, రఘు, బక్క హరి, తలారి వీరేష్, మోరంపూడి శ్రీనివాస్, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, మల్లికార్జున్, ప్రవీణ్ (లడ్డు), గూడూరు మురళి, బిక్కన్ షా, సయ్యద్ రఫత్, గోలి శ్రీనివాస్, డింపుల్, మేకల క్రాంతి, నర్సింగ్ రావు, తులసీదాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళ్లు అర్పించిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ నోముల ప్రకాష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నివాళుల అర్పించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ నోమలు ప్రకాష్.

## సీతాఫలమండి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మారావు.

## వెల్‌నెస్ రంగంలో రీతా డేట్‌కు 'ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డ్'




అమీర్ పేట,మేజర్ న్యూస్: వెల్‌నెస్ రంగంలో ప్రముఖంగా నిలిచిన రీతా డేట్ ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో చేసిన గణనీయమైన సేవలకుగాను నవభారత్ 'ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డ్' ను అందుకున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్ ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. రెండు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన రీతా పోషకాహార నిపుణురాలిగా, ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రచారకురాలిగా మంచి గుర్తింపు పొందారు. ఆమె రెండు ప్రభావవంతమైన పోషకాహార పుస్తకాలను రచించారు. 'ఫైటింగ్ కేన్సర్ విత్ ది థాలి' అనే ఆమె తాజా పుస్తకం కేన్సర్ నివారణ, చికిత్సల దుష్ప్రభావాల నిర్వహణకు ఆహారపు ఎంపికలపై విలువైన సమాచారం అందిస్తుంది. రీతా డేట్ గత పది సంవత్సరాలుగా యోగా, ధ్యానం అభ్యాసంలో వ్యక్తులకు శిక్షణనిస్తూ పుణేలో 'ది బ్రీతింగ్ రూమ్' అనే కేంద్రాన్ని స్థాపించారు. ఆమె బోస్టన్ కాలేజీ నుంచి జర్నలిజంలో బ్యాచిలర్స్, యుఎమ్‌యాస్ అమెర్స్ట్ నుంచి ఎంబీఏ, పోషకాహారం, యోగా, ధ్యానంలో అనేక సర్టిఫికెషన్లు పొందారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు -గాస్మండి రిక్రియేషన్ క్లబ్





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదయ్య నగర్ లోని గాస్మండి రిక్రియేషన్ క్లబ్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ హాజరయ్యారు . ర్యాలీలో తలసాని ధరం యాదవ్ మరియు తలసాని స్కైలాబ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీని గాస్మండి రిక్రియేషన్ క్లబ్ బి దేవానంద్, బి ప్రమోద్ కుమార్ ,డి రాములు ,వైర్ రాజశేఖర్ ,జి రజినీకాంత్ ,వై రాజలింగం ,బి నవీన్ కుమార్(విక్కీ) ,ఎస్ సుధాకర్ ,జి మహేష్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్‌కు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నివాళ్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ చౌరస్తాలో డా. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ల చౌక్ వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యుజవన సంఘం కమిటి అధ్యక్షులు జగ్‌మోహన్, గౌరవాధ్యక్షులు గంగం శివశంకర్, కోశాధికారి కొంగర మహేష్, ఉపాధ్యక్షులు యంజాల బిక్షపతి, బిజెపి నాయకులు కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, రవిశంకర్, గునగంటి మహేష్‌గౌడ్, పవన్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్ అంబేద్కర్‌కు కౌలె జగన్నాదం నివాళ్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃడా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో విశ్వకర్మ నాయకులు ఎల్బీనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని నిరంతరం పోరాటం చేసిన స్పూర్తి ప్రధాత అని ఈ జగన్నాదం కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు కౌలె జగన్నాదం, గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ఉపాధ్యక్షులు దాసోజు లక్ష్మణ్, సలహాదారులు కనపర్తి లక్ష్మణ్, సీనియ్ నాయకులు కౌలె లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## అన్నిభాషసాహిత్యాల వేదికగా 'క్లిక్' ఏర్పాటు!




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ఃఅన్నిభాషలను,సంప్రదాయాలను, సాహిత్యాలను తన దగ్గరకు తీసుకునే తల్లి ఒడి మన హైదరాబాద్ నగరమని ఐఏఎస్ బుర్రావెంకటేశం పేర్కొన్నారు.క్లిక్-కల్చర్, లాంగ్వేజ్,ఇండియన్,కనెక్షన్స్ సంస్థ నగరంలో నూతనంగా ఏర్పాటైంది. నగరంలోని ఓ హోటల్లో జరిగిన ఈ సమావేశంలోనగరంలోని 13 వివిధ భాషా రచయితలు పాల్గొన్నారు. సభకు ఐఏఎస్ బుర్రావెంకటేశం అధ్యక్షత వహించారు. భిన్నత్వంలో ఏకత్వంసాధించేందుకు భాషాసాహిత్యాలు దోహదపడాలని బుర్రా ఈ సందర్భంగా అభివర్ణించారు. రచయిత బ్నిం(అధ్యక్షుడు), విజయభాస్కర్(కన్వీనర్),సంస్థ ఎగ్జిక్యూటివ్ సభ్యులు-పరమానందశర్మ, వీణారెడ్డి, హేమంత్‌సింగ్, గాడేపల్లి అన్నపూర్ణ, చంద్ర శేఖర్, విఠల్‌జోషి, మనోహరన్‌నాయర్, మహాపాత్ర, అభిజిత్‌లను నియమించారు.

## వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కవాడిగూడలో వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం, డా.బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, కార్పొరేటర్లు- రచనశ్రీ, పావని వినయ్‌కుమార్,సుప్రియా నవీన్‌గౌడ్, కే.రవిచారి.బీజేపీ నేతలు పూసరాజు, రమేశ్‌రాం, ,టి.రవీందర్‌లు పాల్గొన్నారు. వీబీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు.

## భారత రాజ్యాంగ నిర్మత అంబేద్కర్ : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



బోరబండ, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ సాతధీ సొసైటీలోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్‌లో అనాథ పిల్లల మధ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్‌చేసి అనాథ పిల్లలకు కథల పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీఆదర్శ పౌండేషన్ నిర్వాహకులు రజిత, సంధ్య, వెంగళరావునగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, కుమారి, సంఘసేవకులు మాచర్ల పీటర్ పాల్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్‌కు ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళి



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్‌లోని డా. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో సాహెబ్‌నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారంద జగ్‌మోహన్, గౌరవ అధ్యక్షులు గంగం శివశంకర్, కోశాధికారి కొంగర మహేష్, ఉపాధక్షులు యంజాల బిక్షపతి, గునగంటి మహేష్, బాబు, బాలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజ్యాంగంలో పొందుపార్చిన మన హక్కులను ఖచ్చితంగా పాటించినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధనకు నాంది అని హయత్ నగర్ డిపో మేనేజర్ విజయ్ అన్నారు. ఆదివారం హయత్నగర్ 1 డిపోలో అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయ కుమారి, సత్తయ్య, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, మైస నరేష్, యాదయ్య, సతీష్, భాగ్య, సక్రు, సోమయ్య రవి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా హయత్ నగర్, మన్సురాబాద్ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్నగర్ ఢివిజన్ అధ్యక్షులు మరాఠి బిక్షపతి మరియు మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు బాతుకుల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, జనిగ మహేందర్, రమేష్ గౌడ్, సాహిత్, శివ నాయక్, రాజు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

### చందానగర్ సిఐ ని కలిసిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు తిరుమల్లేష్



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను చేపట్టిన సుంకరి విజయ్ ని సోమవారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, లక్ష్మీనారాయణ, నరేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## డా. బీ.ఆర్ అంబేద్కర్‌కు కార్పొరేటర్ హమీద్ పటేల్ ఘన నివాళి



కొండాపూర్,మేజర్ న్యూస్ : డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ హమీద్ పటేల్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆ మహోన్నత్తుడు చేసిన కృషి వల్లే వెనుకబడిన వర్గాలు సగర్వంగా ఎదగగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు, బసవ రాజు, లక్ష్మి బాయ్, తిరుపతి రెడ్డి, భాస్కర్, వినోద్ యాదవ్, శ్రీను, రవి, గణపతి, రవి శంకర్ నాయక్, జుబెర్, సాగర్ చౌదరి, వెంకటేష్, ఫాజిల్, సాయి కుమార్, చారీ, రాము యాదవ్, బళ్ళు, నయీమ్, అంజయ్య, యాదగిరి యాదవ్, సదరామ్, రమేష్, కుమార్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.




ఎర్రగడ్డ... భారత రాజాంగ్య నిర్మాత భారతరత్న డా.బీఆర్. అంబేద్కర్ 134 జయంతి దినం సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రేంనగర్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పీజేఆర్ మనుమడు గిరి నిహాల్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనగా అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ అసోసి యోషన్ వ్యవస్థాపక అధ్యక్ష్యులు ఎర్ర కృష్ణ కుమార్, ఆ పార్టీ కంటెస్టెడ్ కార్పొ రేటర్ అభ్యర్థి మోసిన్ ఖురేషి , నేతలు నర్సింగ్ రావు, మహమ్మద్ సర్దార్, ఖాజా పాష, ఆకాష్ , శివకుమార్, దీపక్, శ్రీనివాస్, ఖాన్, కుమార్ పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా జయంతి వేడుకలు

### అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ స్పూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని, కమీషనర్ ఇలంబర్తి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చూపిన మార్గం అందరికీ ప్రేరణగా నిలవాలని, సమానత్వం, పారదర్శకత సేవా మనోభావంతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, వేణుగోపాల్, యాదగిరి రావు, సీఈ రత్నాకర్, ఏఎంసి జీవన్ కుమార్, తదితరులు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు.

## శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ



కాప్రా: మేజర్ న్యూస్ :శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం (విషు)మలయాళీల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని సాయిమల ఆలయ ఛైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి గణపతి హోమం ప్రత్యేక అభిషేకాలను భక్తి శ్రద్దలతోపాటు పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజ సాయిమల ప్రాంగణం ఒక్కసారిగా అయ్యప్ప స్వామి శరణుఘోషతో మారుమోగింది. భజన బృందం వారి ఆలపించిన భక్తి పాటలు స్థానికులను,భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి , అయ్యప్పస్వామి భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్, సీపీఐ, దళిత, బహుజన సంఘాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన విగ్రహాలు, ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జై భీమ్ నినాదాలు మార్మోగాయి. అనంతరం నిర్వహించిన కార్యక్రమాల్లో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా డవలప్ మెంట్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, కార్పొరేటర్లు సుజాతా నాయక్, కొప్పుల నర్సింహారెడ్డి, వివిధ పార్టీలు,సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా. అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

▶▶ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం ▶▶ డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకల్లో గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం, అట్టడుగు వర్గాలకు సమాన హక్కుల కోసం భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ అడ్‌హక్ కమిటి సభ్యులు గద్దె విజయ్‌నేత అభిప్రాయం వ్యక్తం చేశారు. డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ చౌరస్తా, హయత్‌నగర్ బస్‌స్టాప్ వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్య విలువలను కాలరాయాలని చూస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అట్టడుగు వర్గాలకు చట్ట సభలలో జనాభా దామాషా ప్రకారం అవకాశాలు రావడం లేదని గద్దె విజయ్‌నేత వాపోయారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో పాటు టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, నరేష్, శేఖర్, పవన్, కశ్యప్, బలరాం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల నాయకుడు అంబేద్కర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత ,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వై జంక్షన్ వద్ద గల విగ్రహానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల నాయకుడు అంబేద్కర్ అన్నాడు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులన్నారు. కార్పొరేటర్ దంపతులు వాహనాలపై ర్యాలీగా వెళు తూ డివిజన్లోని 14 ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతి బస్తీలో వారు మాట్లాడారు... అంబేద్కర్ లేకుంటే బలహీన వర్గాలు ఏమైపోయేవో అని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ముందు చూపుతోనే దక్కిన రిజర్వేషన్ ఫలాలతో, రాజ్యాధికారంలో భాగస్వాములుగా మన గలుగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ లేని దేశం సూర్యుడు లేని ఆకాశంల ఉండేదని రామన్ గౌడ్ బరువెక్కిన స్వరంతో అన్నారు. అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన అంబేద్కర్ మహనీయుడని కార్పొరేటర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నయీమ్, రాజేంద్రప్రసాద్, గ్యాని, మహేష్ ,జాకీ ,సాయి, బాలకృష్ణ, ప్రియ రాజ్, పూర్ణచందర్ ,సంజీవరెడ్డి, అఖిల్, సందీప్, శేఖర్ ,హితేష్ ,ఆదర్శ్ ,సుజాత, అనూష తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పుర స్కరించుకొని సోమవారం కాప్రా లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ తదితరులు కాప్రా: మేజర్ న్యూస్

## ఎస్ఆర్టీ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



బోరబండ, మేజర్‌న్యూస్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎస్ఆర్టీ నగర్‌లో బోరబండ డివిజన్ ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్ పావనం శివశంకర్ మాల (బొట్టు శివ) ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్ విజయ్ కుమార్, బోరబండ డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, మొజం బిల్లు, అబ్బాస్, కిరణ్ కుమార్, నారాయణ రెడ్డి, ధర్మ, రెహ్మాన్, సునీత, పద్మ, తులసిరాం, కశీరాం, హరిశంకర్, శివ కేశవులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగు జాడల్లో అందరం నడుద్దాం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని గోపినగర్ అంబేద్కర్ భవన్ నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం రూపొందించేందుకు అంబేద్కర్ విశేష కృషి చేశారని,పేదరికాన్ని నిర్మూలించి నప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్టు అని తెలిపారు.మాటలతో కాకుండా చేతలతో చూపిస్తేనే పేదరికం పోతుందన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి దిశలో పయనిస్తోందన్నారు.సంక్షేమ పథకాల అమల్లో దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు.ఎంత కాలం జీవించామన్నది కాదు,ఎంత గొప్పగా జీవించామన్నదే జీవితం అనే అంబేద్కర్ సూక్తిని కార్పొరేటర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాశీమ్ సర్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదాగౌడ్, పద్మరావు, నరసింహ, సత్యనారాయణ, మునలయ్య, రాజా, రమేష్, దస్తగిర్, పెంటయ్య, బాలనాయక్, దేవిప్రసాద్, సత్యనారాయణ, నర్సింలు, ప్రవీణ్, అబ్రహాం, గండయ్య, జగదీశ్, యేసు రజాక్, ఖాజా, బాబ్జన్న, రియాజ్, అజాజ్,వెంకటేష్, రాందాస్, అబ్దుల్ ఘని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



యూసఫ్ గూడా అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం కుషాయిగూడ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తదితరులు

## ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తే అగ్నిప్రమాదాలు నివారించవచ్చు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించు అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించి కరపత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫైర్ సిబ్బంది మాట్లాడుతూ... ఎండలు తీవ్రంగా ఉండే ఈ రోజుల్లో అగ్ని ప్రమాదాల సంభవించకుండా అన్ని దుకాణాల సముదాయాలు, ఇల్లు ,స్కూల్స్, హాస్పిటల్స్ మొదలగు ప్రాంతాల్లో కచ్చితంగా ఫైర్ సేఫ్టీని పాటించాలన్నారు.. చిన్న పిల్లలకు అగ్నిమాపక వస్తువులను దూరంగా ఉంచేటట్లు చూడాలని సూచించారు. 1944లో ముంబై విక్టోరియా రాక్ యార్డులో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అసువులు బాసిన సందర్భంగా అప్పటినుంచి ఏప్రిల్ 14 నుంచి 20 వరకు ప్రతి సంవత్సరం ఈ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.. ప్రజలందరూ కూడా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్మోహన్ .లచ్చి రెడ్డి .సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్‌బండ్‌లో ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్‌లోని ఆయన విగ్రహానికి అర్ధరాత్రి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ప్రజా ఉత్సవంగా మార్చారు. సామాజిక సంఘాలు, యువజన నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించగా, సకల జనుల సేవా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ, "బాబాసాహెబ్ లేకపోతే వంచిత వర్గాలకు రాజ్యాంగ హక్కులు లభించేవి కావు," అని పేర్కొన్నారు. కార్యక్రమ ముగింపులో బాబాసాహెబ్ రచనలపై చర్చలు, యువతతో బహిరంగ సంభాషణలు నిర్వహించారు.



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా మలక్పేట్ మూసారాంబాగ్ చౌరస్తా లో అక్బర్బాగ్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కాంటెస్ట్ కాండిడేట్ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ లీడర్లు.ఈ కార్యక్రమం లో అక్బర్బాగ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జగన్, మాజీ ప్రెసిడెంట్ మోహన్ రాజ్, యూత్ ప్రెసిడెంట్ వెంకట్, శ్రీనివాస్, రామ్, కిరణ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



మలక్పేట్ కన్నన్నీ ఓల్డ్ మలక్పేట్ డివిజన్లోని పోచమ్మ దేవాలయం %ఇ% రోడ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించిరు.ఈ కార్యక్రమం నిర్వహించిన వారు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాస్ గారు నివాలులర్పించిరు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు చౌకి రవి కుమార్, రామకృష్ణ కుమార్, టీ శ్యామ్, రామకృష్ణ పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా బందారు శ్రీనివాస్ రెడ్డి బైరమల్ గూడ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసింహ, వెంకటేష్, సురేష్, సతీష్ ,శివ ,నగేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్, యశ్వంత్ రాజ్ ,అశోక్ ,రాంబాబు ,శ్రీనివాస్, జగదీష్, శ్రీధర్ ,ప్రవీణ్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మేజర్ న్యూస్ /జూబ్లీహిల్స్

## డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి పట్టణంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిమ్మి నాగమణి దేవేందర్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందడి సుదర్శన్ రెడ్డి, బైరి సరిత శివకుమార్ గౌడ్, ఎర్రోళ్ల కృష్ణ, పూర్ణచంద్ర రావు, షేక్ ఇబ్రహీం, రాజశేఖర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కావలి నవీన్, కావలి గోపాల్,షేక్ ఖదీర్, శ్రీనివాస్ గౌడ్ గోపాల్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, ప్రజలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన

**- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అందించిన అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా హైదరాబాద్, ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, ఇతర ఆప్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... పేదలకు అధికారం ఇస్తు, పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తున్న భారత రాజ్యాంగాన్ని బీజేపీ క్రమపద్ధతిలో ధ్వంసం చేసుకుంటూ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కూడా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. చట్ట సవరణల పేరుతో దేశ ప్రజల హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంపై జరుగుతున్న ప్రత్యక్ష దాడికి వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ బలమైన పోరాటాలు నిర్వహించి కాపాడుకుంటామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు సుధారాణి, డా. లక్ష్మ నాయుడు, జావేద్ షరీఫ్, అజీమ్ బేగ్, మోనికా, రాకేష్ రెడ్డి, ఎస్.ఎన్. రెడ్డి, నాగేందర్ ప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపురి కాలనీ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ దర్శనం చేసుకున్న చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని. హైదరాబాద్ మేజర్ న్యూస్:



## మౌలాలిలో..ఘనంగా అంబేద్కర్ జయంతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని కస్తూరిబా నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వీ కే మహేష్ ముదిరాజ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, ధనుంజయ, మడి పడిగ జగదీష్ గౌడ్, శేఖర్, రమేష్, విగ్రహ కమిటీ సభ్యులు దుర్గేష్, సిలుముల కిరణ్ తదిత రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు కార్పొరేటర్ సునీత యాదవ్ ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించు కుని సోమవారం మల్కాజిగిరి కస్తూర్బా నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీ త చంద్రశేఖర్ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల చంద్ర శేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, సింగం లింగా రావు, ఎంఏ ఖుద్దూస్, సిలుముల కృష్ణ, విగ్రహ కమిటీ సభ్యులు దుర్గేష్, సిలుముల కిరణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మహేశ్వరంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని, వారి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి, అణగారిన వారిని ఆకాశానికి ఎగసేలా చేసిన శక్తి, రాజ్యాంగ రూపకర్త, డా.బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, శామీర్ పేట్ హనుమంత్ రావు, నాయకులు ఉట్ల శ్రీహరి, ఉట్ల లక్ష్మి నారాయణ, నిరుడు గణేష్, నాగారం జితయ్య, వడ్డే యాదయ్య, నిరుడు పరమేష్, బలాపురం శంకర్, మల్లెల సాయిలు, నాగారం క్రిష్ణ, నాగారం నరేష్, శ్రీశైలం యాదవ్, రమేష్, నిరుడి రాజు, నర్సింగ్ రావు, మల్లెల మనోహర్, మనోజ్, సునీల్ రావు, ఆకాష్, బిఆర్ఎస్ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

**-మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ వెల్లడి**



హిమాయత్‌నగర్ : విద్య, వైద్యంతో పాటు ఆర్థికంగా వెనుకబడి వారికి చేయిత అందించేందుకు తన కుమారుడి పేరుపై 'పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్'ను ట్రస్ట్ ను ప్రారంభించినట్లు మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ తెలిపారు. సోమవారం బషీర్ బాగ్ దేశోద్ధారాక భవన్ లో బాబు మోహన్ మాట్లాడుతూ.. తన కుమారుడు 2003లో రోడ్డు ప్రమాదంలో మరణించాడని, ఆ సమయంలోనే ట్రస్ట్ పెట్టాలని అనుకున్నానని, కానీ రాజకీయాల్లో ఉండటం వల్ల సాధ్యం కాలేదన్నారు. ఇప్పుడు తాను రాజకీయాలకు దూరంగా ఉన్నానని, పూర్తి స్థాయిలో ట్రస్ట్ కోసం పని చేస్తానని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన సమీప అనే యువతి చదువు బాధ్యతలను తాను తీసుకున్నట్లు బాబు మోహన్ తెలిపారు. కోయ సామాజిక వర్గానికి చెందిన తనకు బాబు మోహన్ లాంటి వారు సహాయం చేస్తారని అనుకోలేదని యువతి సమీప తెలిపింది. చిన్ననాటి నుండి కూలీ పనులు చేసుకుంటూ బిటెక్ పూర్తి చేశానని, ట్రస్ట్ సహకారంతో ఎంటెక్ పూర్తి చేసి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి అవుతానని సమీప ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. త్వరలోనే అన్ని జిల్లాల్లో ట్రస్ట్ కో-ఆర్డినేటర్లను ప్రకటిస్తామని తెలిపారు. ఇతర పూర్తి సమాచారం కోసం ఫోన్ : 8919511215 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మౌలాలి కస్తూరీ బానగర్ చౌరస్తా సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ మహ్మద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను ఆయన వివరించారు. -మల్కాజిగిరి మేజర్ న్యూస్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 4 వ ఫేస్ లో గల అంబేద్కర్ విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 4వ ఫేస్ అంబేద్కర్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబ్జి, సాంబశివరావు ,చిన్నం దేవ సహాయం, శామ్యూల్, జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ ,అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని మౌలాలి భరత్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీ నుద్దీన్ ముఖ్య అతిథిగా హజరై స్థానిక అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.ప్రకాష్, ఉపా ధ్యక్షుడు ఎస్.గోపి, ప్రధాన కార్యదర్శి జి.అ రుణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ.వెంకటే ష్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, జానకీ రాం సాగర్,రాందాసు రాజు, నాగరాజు, సిహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సమ సమాజ స్థాపనకు రాజ్యంగా నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాల్సిందే అని ప్రఖ్యాత కవి, సామాజిక ఉద్యమకారులు,డా. కత్తి పద్మా రావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత ఉత్సవాల్లో' భాగంగా సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతిని సందర్భంగా విశ్వవిద్యాలయంలో జ్ఞానవనం లోని అంబేద్కర్ విగ్రహం, పరిపాలన భవనం వద్ద ఘనంగా పుష్పాంజలితో నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన డా. బి. ఆర్. అంబేద్కర్ స్మారకోపన్యాసంలో కవి, రచయిత, సామాజిక కార్యకర్త డా.కత్తి పద్మారావు ముఖ్య అతిథిగా హాజారై "అంబేద్కర్ సమకాలిన దర్శనం" అంశంపై(గుంటూర్ జిల్లా పొన్నూర్ నుంచి) ఆన్లైన్ ద్వారా ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యాప్తికి, పేదల అభ్యున్నతికి అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. పేదల అభివృద్ధికి పాటు పడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తోందని, దీంతో తమ భాద్యత మరింత పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా యూనివర్సిటీ వ్యాప్తికి అవసరమైన చర్యలు చేపట్టి ప్రతీ పేద విద్యార్థికి అందుబాటు లో ఉంటామని ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి,రిజిస్ట్రార్ డా.ఎల్ .విజయ కృష్ణా రెడ్డి, గుంటూరు లోని పొన్నూర్ నుంచి డా, వెంకటేశ్వర్లు, ప్రొ. బోజు శ్రీనివాస్, పలు విభాగాల డైరక్టర్లు, డీన్లు,ప్రొ. సుధారాణి, ప్రొ. ఆనంద్ పవర్, ప్రొ. వడ్డాణం శ్రీనివాస్,ప్రొ.పల్లవీ కాబ్దే, ప్రొ. రవీంద్రనాథ్ సోలోమన్,ప్రొ. బోజు శ్రీనివాస్, ప్రొ. పి. వెంకట రమణ, ప్రొ. ఎన్ రజిని, డా. బానోత్ ధర్మా,డా.రమాదేవి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎస్సే ఎస్టీ ఉద్యోగుల సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వ విద్యాలయం ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలోని తెలుగు విశ్వ విద్యాలయం ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంత రావు, విజయపాత్ లోత్, నమశ్శివాయ, కుటుంబరావులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితానుభవంలో గుర్తించిన సామాజిక రుగ్మతలు, జరిపిన ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి, లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా ఉన్నాయన్నారు.అవి ఆయన కృషిని, ప్రాధాన్యతని నేటికీ గుర్తుచేస్తున్నాయని తెలిపారు.



ఎర్రగడ్డ.. డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ప్రేంనగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీ. నర్సింగ్ రావు, దాసి శ్రీకాంత్, బాల కృష్ణ , నర్సింగ్, ప్రభాకర్, గంట కిషన్, తరుణ్, ధారాసింగ్, సెబాస్టియన్, శ్రీను, రాంచందర్, విజయ్, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలు

**నివాళులు సమర్పించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. బాబా సహెబ్ డా.బీంరావు అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని బస్తీలలో వేడుకలు ఘనంగా జరిగాయి. రహ్మత్‌నగర్ చౌరస్తా, కార్మికనగర్, ఎస్‌పీఆర్‌హిల్స్, రాజీవ్ గాంధీ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహాల వద్ద జరిగిన జయంతి సంబురాల్లో స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్.రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని అంబేద్కర్‌కు పుష్పాలతో ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో డాక్టర్ బీ.ర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బ్రదర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, నియోజకవర్గం నాయకులు అల్వాల్ భాస్కర్, ముకయ్య, భూషణం, లింగమయ్య, రమేష్, పరశురాములు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీతేందర్, సెక్రటరీ సంధ్య, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగమణి, బొట్టు శ్రీను, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు షాలిని, నందనం, అంబికా, స్వప్న, జ్యోతి, డివిజన్ నాయకులు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**-పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి - బైక్ ర్యాలీకి స్పందన**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడ, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో పుష్పాంజలి ఘటించారు. బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంగారు ప్రశాంత్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కన్వీనర్ కుంబాల గంగరాజు, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, కొలన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### అంబేద్కర్ చూపిన మార్గం యువతకు ప్రేరణ : చింతల నరేష్ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత,రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తోందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ అన్నారు. అంబే ద్కర్ 134వ జయంతి సందర్భంగా మిర్జాల్ గూడ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అంబేద్కర్ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని, సమానత్వానికి ఆర్థిక, సామాజిక న్యాయాల కోసం పోరాటం చేశారని తెలిపా రు.ఈ కార్యక్రమంలో టీడీపీ గౌతంనగర్ డివిజన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, బైరపాక బిక్షపతి, బైరపాక సాయితేజ, సోను, నరేందర్, సాయి పృథ్వి, కార్తీక్, సుధాకర్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి చంపపేట్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి , లింగాల దశరథ గౌడ్, వేణు గౌడ్ ,పాశం శ్రీశైలం ,రాంపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాజీవ్ గాంధీ నగర్ కాలనీ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ నగర్ కమిటి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు , సతీష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యకులు ప్రవీణ్ గౌడ్, ఖాదర్, ముద్దసాని మహేందర్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి మైనారిటీ ఉపాధ్యాకులు మహమ్మద్ సలీం, చెన్న కేశవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపరిచిన చైతన్య స్ఫూర్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ : ఎమ్మెల్యే కెపి వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలను చైతన్యపరిచిన చైతన్య స్ఫూర్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. సోమవారం 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హక్కులు ఎవరో జాలీ, కరుణగా ఇచ్చేవి కావని, పోరాడి సాధించుకోవాలని ప్రజలను చైతన్య పరిచిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. వారు చూపిన మార్గంలో మన హక్కులను సాధించుకునేందుకు పోరాడాలన్నారు. అనంతరం విగ్రహ దాత బీరప్పను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తోకల నగేష్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలే గణేష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు పద్మా, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అశోక్, నరహరి, వినోద్, ముప్పిడి వెంకటేష్, పూర్ణచందర్, వెంకటాచలం, దశరథ్, హరిబాబు, ఆనంద్ బాబు, శేఖర్, నర్సింగ్ రావు, పలు డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




భారత్ రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు లోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి ఎస్ ప్రభాకర్,మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్,తదితరులు కాప్రా: మేజర్ న్యూస్

## అంబేద్కర్ మార్గంలో నడిచి ఉన్నతంగా ఎదగాలి.. కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో రిక్షా పుల్లర్స్ కాలనీలో మాధవరం రోజా దేవి రంగారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, గిరిబాబు, ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్, సత్యనారాయణ, సోమయ్య, రామచందర్, మధు, కొండలరావు, వెంకన్న, రాజు, జగదీష్ గౌడ్, బాబు, వెంకన్న, రవీందర్, నరేష్, చంద్రయ్య, రాజు, వాసు,



కె.వి. రావు, మోహన్ రావు, శ్రీను, నాగేష్, హరీష్, వినయ్, నవీన్, మాధవి రెడ్డి, రాధిక, రాధా, అవనిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలా సాహెబ్‌నగర్ చౌరస్తా

- ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
- వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్‌లలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ భారీ ర్యాలీ
- అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాలు
- అన్నదానం నిర్వహించిన ఉత్సవ కమిటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ గ్రామ చౌరస్తా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉత్సవ నిర్వాహకులు సాహెగ్‌నగర్ గ్రామ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చౌరస్తాను నీలి జెండాలతో అలంకరించి చౌరస్తాలోని డా. బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను శుద్ధి చేసి పూల మాలలతో అలంకరించారు. చౌరస్తాలో డి.జె ఏర్పాటు చేసి అంబేద్కర్ చేసిన త్యాగాలు దేశాభివృద్ధికి, బడుగుల సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడుతూ, అంబేద్కర్ ఆశించిన సమ సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ కు నివాళ్లు అర్పించడానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులను శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్లలోని కాలనీలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహెబ్‌నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన అధ్యక్షులు పారంద జగ్‌మోహన్, గౌరవ అధ్యక్షులు గంగం శివశంకర్, కోశాధికారి డా. కె. మహేష్, ఉపాధ్యక్షులు యంజాల బిక్షపతి, జనరల్ సెక్రటరీ గంగం రాజు, ఉపాధ్యక్షులు పారంద నర్సింహ్మ, పారంద లక్ష్మయ్య, కొంగర రమేష్, బోడ శేఖర్ ఆనంద్, సెక్రటరీ చింతల మధు, ఆర్గనైజర్ బిక్షపతి, జాయింట్ సెక్రటరీ అశ్విన్ తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రజలే కాపాడుకోవాలి: భాగ్యరాణి, షేక్ జాన్





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని, రాజ్యాంగ ఫలాలు దక్కా లంటే దీనిని ప్రజలే కాపాడుకోవాలని దళిత బహుజన మహిళ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు భట్టు భాగ్యరాణి, ప్రధాన కార్య దర్శి షేక్ జాన్ బీ అన్నారు. సోమవారం మౌలాలి భరత్ నగర్ లోని దళిత బహుజన మహిళ సేవ సంఘం కార్యాలయంలో వారు అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత బహు జన మహిళ సేవ సంఘం కోశాధికారి పద్మ, ఉపాధ్యక్షురాలు సునీత, కాంగ్రెస్ పార్టీ మౌలా లి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాద వ్, నాయ కులు మంద భాస్కర్,వెంకటేష్, ముక్తార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాలలో చైతన్యాన్ని రగిలించిన అంబేద్కర్ : నర్సారెడ్డి భూపతిరెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : బలహీనవర్గాలలో చైతన్యాన్ని రగిలించి, వారికి నాయకత్వం వహించి, అంబేద్కర్ తన మహా ప్రస్థానానికి శ్రీకారం చుట్టారని, దళిత జనాభ్యున్నతి కోసం ఆయన సాగించిన అవిశ్రాంత పోరాటం ఎంత స్ఫూర్తిదాయకమని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం ఆన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్న వితరణతో పాటు మజ్జిగ పంపిణీ చేసారు.

## కనుల పండుగగా శిరిడి సాయి లక్ష్మి మహా యజ్ఞం



హైదరాబాద్, మేజర్ న్యూస్:షిరిడి సాయి -లక్ష్మి మహా యజ్ఞం ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా యజ్ఞం గత 26 సంవత్సరాలు షిరిడిలో నిర్వహించానని.. ఈ ఏడాది మొట్టమొదటిసారి హైదరాబాదులో నిర్వహించినట్టు శ్రీ సాయి భక్త లక్ష్మీ భాయ్ షిండే ట్రస్ట్ -షిరిడి మేనేజింగ్ ట్రస్టీ (లక్ష్మీబాయి షిండే ముని మనవడు అరుణ్ షిండే గైక్వాడ్ పాటిల్ తెలిపారు. 999 హోమగుండాలని ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ మహా యజ్ఞంకు సాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. షిరిడి సాయిబాబా



లక్ష్మీబాయికి స్వయంగా ఇచ్చిన 9 నాణ్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి గీతారెడ్డి కూడా హాజరై, ఆసిస్సులు పొందారు. శైలజ మా షిండే గైక్వాడ్ పాటిల్ గీతారెడ్డి తో పాటు నగరంలోని వివిధ సాయి మందిరాల నుండి వచ్చిన పెద్దలను ఘనంగా సత్కరించారు.

# ప్రజలంతా సమానమేనని చాటిన గొప్ప సామాజికవేత్త : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన గొప్ప సామాజికవేత్త, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ సూరారం ప్రధాన రహదారిలోని డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన గొప్ప సామాజికవేత్త, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ మరియు దళిత సంఘాల ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు కిషన్ రావు, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు పెద్ద వెంకట స్వామి, రాజ్ కుమార్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, దళిత సంఘాల ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు గట్టు అశోక్, దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మంగ రాంచందర్, అవిజే జేమ్స్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఎల్లయ్య, కోశాధికారి జి.జె.రత్నం, నరసింహ, మాజీ చైర్మన్ మద్దెల సత్యనారాయణ, గట్టు అశోక్, సభ్యులు అమర్ బాబు, భాస్కర్ రావు, ప్రేమ్ కుమార్, అరుణా లతా, స్వరూప, దేవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయంకోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డా. బి.ఆర్.అంబేద్కర్ : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి,సామాజిక న్యాంకోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజల హక్కులకోసం అంబేద్కర్ నిరంతరం పోరాడి ప్రపంచానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలను కొనసాగింది : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ వచ్చిన తర్వాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా టిఆర్ఎస్ పాలన కొనసాగిందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు.

సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ముందుగా దయార గూడ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం మూసాపేట్ గూడ్స్ రోడ్.. వై జంక్షన్, ఇంద్రానగర్, ఫిరోజ్ గుడా కమ్యూనిటీ హాల్, ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్ పెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే ఒక నిమ్మ వర్గం లో జన్మించి ఎంతో కష్టపడి చదువుకుని భావితరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు ..భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని..ఆయన చేసిన సేవలను నేటి



యువతరానికి తెలిసేలా ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు తెలపాలని కోరారు.

## భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రతి పౌరుడి నైతిక అభివృద్ధియే దేశాభివృద్ధి అని చెప్పిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం,మక్తా మహబూబ్ పెట్ లోని అంబేద్కర్ విగ్రహాలకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిది.చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే.ఆయన బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం నేతృత్వంలో సాకారం చేసుకున్నాం. బోధించు, సమీకరించూ, పోరాడు అని చెప్పారని, ఆయన మార్గంలోనే పయనిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కలల భారతాన్ని సాకారం చేయడమే ఘన నివాళి

- భారత రత్న డా. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములం అవుదాం
- డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః భారత స్వాతంత్ర్య సమర యోధుడు, దళిత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగం రూప కల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగమైన సమ సమాజ స్థాపన కోసం నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ చౌరస్తాలో సాహెబ్‌నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి పాల్గొని డా. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, చింతల రవికుమార్‌లను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మునగాల రాఘవేందర్‌రావు, ఉత్సవ నిర్వాహకులు, సాహెబ్‌నగర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారంద జగ్‌మోహన్, గౌరవ అధ్యక్షులు గంగం శివశంకర్, కోశాధికారి కొంగర మహేష్, ఉపాధ్యక్షులు యంజాల బిక్షపతి, జనరల్ సెక్రటరీ గంగం రాజు, ఉపాధ్యక్షులు పారంద నర్సింహ్మా, పారంద లక్ష్మయ్య, కొంగర రమేష్, బోడ శేఖర్‌ఆనంద్, సెక్రటరీ చింతల మధు, ఆర్గనైజర్ బిక్షపతి, జాయింట్ సెక్రటరీ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం ప్రభుత్వ బాధ్యత



హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత, చదువుల్లో అంతరాయం పోయి ప్రభుత్వం నిలబడాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు డిమాండ్లతో కూడిన ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగమణి, కావ్య, మంగ, ధనమూర్తి, గుండె శివకుమార్, ప్రణయ్, వంశీ, నవీన్, పాష, చంటి తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయం : బాబా ఫసియుద్దీన్

ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. బాబా సహాబ్ అంబేద్కర్ భారతదేశ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి రోజును పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని బస్తీలలో జరిగిన జయంతి వేడుకల్లో బాబా ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించడంతో పాటు అంబేద్కర్ పోరాట పటిమ కారణంగా అనగారిన వర్గాల ప్రజలు నేడు సమాజంలో సముచిత గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు బండారి అశోక్, నేతలు కాసుల మహేష్



గౌడ్, ఆనంద్, జైభీం యాదగిరి, చెన్నయ్య, యూసుఫ్ , వినయ్, రవి నాయుడు, వెంకటేష్ , ఠాగూర్, ఇబ్రహీం, రషీద్, మున్న, ఖలీం, పాష , సత్తార్, యాదయ్య, అనిల్, సుధాకర్ రెడ్డి, రాము గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల బాలుడికి అత్యంత అరుదైన, సంక్లిష్టమైన క్యాన్సర్

- పది లక్షల మందిలో 8 మందికే వచ్చే న్యూరోబ్లాస్టోమా
- మూత్రపిండాలు, రక్తనాళాలను ఆనుకుని ఉన్న కణితి
- సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో నయంచేసిన కిమ్స్ వైద్యులు




హైదరాబాద్,మేజర్ న్యూస్: అభం శుభం తెలియని రెండేళ్ల బాలుడికి అరుదైన క్యాన్సర్.. అదీ బాగా ముదిరిన దశలో వచ్చింది. సాధారణం గా 15 ఏళ్లలోపు పిల్లలకే వచ్చే న్యూరోబ్లాస్టోమా అనే ఈ క్యాన్సర్.. పది లక్షల మంది పిల్లల్లో కేవలం 8 మందికే కనిపిస్తుంది.బాబును పట్టుకుని పలు ఆస్పత్రులకు తిరిగినా ప్రయోజనం లేకపోవ డంతో..చివరి ఆశగా అతడి తల్లిదండ్రులు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ అతడికి శస్త్రచికిత్స చేసి నయం చేసిన ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మధు దేవరశెట్టి ఇందుకు సంబంధించిన వివరాలు మీడియాకు తెలిపారు. హైదరాబాద్ లాలాపేట్ ప్రాంతానికి చెందిన "రక్షిత్ అనే ఆ రెండేళ్ల అబ్బాయికి న్యూరోబ్లాస్టోమా చాలా ముదిరిన దశలో ఉంది. న్యూరోబ్లాస్టోమా అనేది నాడీ కణజాలం నుండి అభివృద్ధి చెందే ఒక అరుదైన క్యాన్సర్. ఇది సాధారణంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇది అడ్రినల్ గ్రంథి (మూత్రపిండాల పైన) యొక్క నరాల కణజాలంలో ప్రారంభమవుతుంది. అంతేకాకుండా ఇది మెడ, ఛాతీ లేదా పెల్విస్ యొక్క నరాల కణజాలాలలో కూడా ప్రారంభమవుతుంది. ఈ అబ్బాయిలో మాత్రం శరీరం దిగువ భాగాల నుంచి గుండెకు చెడురక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన రక్తనాళం (ఇన్ఫీరియర్ వెనా కావా-ఐవీసీ)తో పాటు కుడి మూత్రపిండాన్ని కూడా దాదాపు ఆనుకుని ఉంది. దాంతో అతడికి శస్త్రచికిత్స చేయడం చాలా సంక్లిష్టంగా మారింది. తొలుత కీమోథెరపీతో కొంతవరకు నయం చేయచ్చేమో అనుకున్నాం. కానీ, దానికి కణితి ఏమాత్రం స్పందించలేదు. దాంతో శస్త్రచికిత్స తప్పనిసరైంది. కానీ, కణితి తొలగించేటప్పుడు కిడ్నీ కూడా తీసేయాల్సి వస్తుందేమో అనిపించింది. కానీ, మా బృందంలోని వైద్యులంతా అత్యంత నైపుణ్యంతో, ఎంతో కష్టపడి.. చివరకు కిడ్నీని తీయకుండా చూడగలిగాం. ప్రభావితమైన రక్తనాళాలను జాగ్రత్తగా తీసేసి,వాటిని మళ్లీ అనుసంధానించాం. ఫలితంగా రక్తసరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకున్నాం. ఈ కేసును మేము సవాలుగా తీసుకొని, విజయవంతంగా పూర్తి చేశాం. శస్త్రచికిత్స తర్వాత రక్షిత్ చాలా వేగంగా కోలుకున్నాడు. దాంతో తర్వాతిరోజే అతడిని గదిలోకి మార్చాం. ఇలాంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయాలంటే నైపుణ్యం, అనుభవం రెండూ అవసరం. కిమ్స్ ఆస్పత్రిలో అన్ని విభాగాల్లోనూ అనుభవజ్ఞులైన వైద్యనిపుణులు, అత్యాధునిక సదుపాయాలు, క్రిటికల్ కేర్ నిపుణులు అందరూ ఉండడంతో ఇలాంటి సంక్లిష్టమైన కేసుల్లో చికిత్స సాధ్యమవుతోంది. పీడియాట్రిక్ ఆంకాలజీ విభాగంలో ఈ అత్యాధునిక సేవల వల్ల భవిష్యత్తులోనూ ఇలాంటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలం" అని డాక్టర్ దేవరశెట్టి మధు వివరించారు. 'మా కుమారుడికి ఏమీ తెలియని వయసులోనే ఇంత పెద్ద కష్టం వచ్చింది. ఎక్కడ తిరిగినా ప్రయోజనం కనపడకపోవడంతో చివరి ఆశగా ఈ కిమ్స్ ఆస్పత్రికి వచ్చాం. ఇక్కడ డాక్టర్ దేవరశెట్టి మధు, ఇతర వైద్యులు కలిసి చాలా పెద్ద ఆపరేషన్ చేసి మా అబ్బాయిని మళ్లీ మా కళ్లముందు నిలబెట్టారు. దేవుడి దయ, వైద్యుల నైపుణ్యం వల్లే ఈ రోజు మళ్లీ మా అబ్బాయిని చక్కగా చూసుకోగలుగుతున్నాం. కిమ్స్ ఆస్పత్రి వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది, ఆస్పత్రి యాజమాన్యానికి ఎంతలా కృతజ్ఞతలు చెప్పుకున్నా సరిపోదని రక్షిత్ తల్లిదండ్రులు చెప్పారు.

# ఉగాది ఆదర్శ దంపతులకు విశిష్ట సేవ పురస్కారాలు ప్రధానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది వేడుకలలో ఉగాది ఆదర్శ దంపతుల పురస్కారాలు,ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను అబిడ్స్, గన్ ఫౌండ్రీ లోని ఎస్బిఐ బిల్డింగ్ ప్రభాస్ లో యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, మధ్యప్రదేశ్ మరియు ఐఏఎస్ పరికిపండ్ల నరహరి లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.భారత యూనిస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. శ్రీరామనాదం పరమేశ్వరరావు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆఫ్ గుంటూరు మరియు కోఆర్డినేటర్ సౌత్ ఇండియా యునెస్కో క్లబ్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథి ఐఏఎస్ పి. నరహరి మాట్లాడుతూ... సమాజంలో నిస్వార్థంగా విశిష్ట సేవలను అందించిన వారిని గుర్తించి యునెస్కో వారు తగిన విధంగా సన్మానించడం వారిని మరింత మరింత ప్రోత్సహించినట్లయి ఉత్సాహంతో మరింత సేవలు చేస్తారన్నారు. పురస్కార గ్రహీతలందరిని అభినందించి ఘనంగా పూలమాల, జ్ఞాపిక, కండువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు.ఉగాది విశిష్ట పురస్కారం 2025 ను ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె రాజగోపాల్ రెడ్డి నీ ముఖ్య అతిథి నరహరి శాలువా, జ్ఞాపిక, కండువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి ఉగాది విశిష్ట పురస్కారం 20 25 అందజేశారు. కె. రాజగోపాల్ రెడ్డి నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికై మానసిక వికలాంగుల కొరకు స్పెషల్ టీచర్స్ ను అపాయింట్ చేయించి, పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సలహా మేరకు వేల చెట్లను నాటి పర్యాయ పర్యావరణ పరిరక్షించి ప్రజలను జాగృతి చేస్తున్నారన్నారు. కొన్ని వందల ఉచిత ఆరోగ్య శిబిరాలు మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి వారికి ఉచిత మందులను కూడా సరఫరా చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్రీడలు, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి వందల మంది నిరుపేద ప్రజలకు ఆపరేషన్లను చేయించి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ వందన సమర్పణ చేశారు. తెలంగాణ ఆరెకటిక సంఘం కార్వాన్ డివిజన్ నాయకుడు సూర్య వంశీ సూర్య తమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాంగోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## హైదరాబాద్‌లో గచ్చిబౌలి సెంటర్‌తో ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్ లిమిటెడ్ ("ఇందిరా ఐవీఎఫ్") నేడు హైదరాబాద్ గచ్చిబౌలిలో తన కొత్త ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. ఇది ఆ ప్రాంతంలో అభివృద్ధి చెందిన చికిత్సల ప్రాప్తిని మరింతగా మెరుగుపరచడంలో ఒక కీలక ముందడుగుగా నిలుస్తుంది. ఇది 2వ అంతస్తు, ఫార్చ్యూన్ సైబర్, గచ్చిబౌలి విలేజ్, గచ్చిబౌలి%-%మియాపూర్ రోడ్, సెరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి, తెలంగాణలో ఉంది. ఈ సెంటర్ ప్రత్యేకమైన ఫెర్టిలిటీ చికిత్సలను అందించడానికి, తల్లిదండ్రులుగా మారాలనుకునే వ్యక్తులు మరియు జంటలకు మద్దతు ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకుంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అంసారీ మరియు ఫోగ్సీ తెలంగాణ అధ్యక్షురాలు డాక్టర్ శాంతా కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా, గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ మరియు ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, హైదరాబాద్ మరియు సౌత్ జోనల్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ తృప్తి గణపతి గౌరవ అతిథులుగా మరియు గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్, ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, గచ్చిబౌలి డాక్టర్ ఉదయ కిరణ్ బందారు కూడా హాజరయ్యారు. ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అంసారీ మాట్లాడుతూ, "వైద్య పురోగతులు వలన వంధ్యత్వం చికిత్స చేయదగినదిగా మారినప్పటికీ, సామాజిక మచ్చ మరియు అవగాహన లోపం సమయానుకూల జోక్యాన్ని నిరోధిస్తూనే ఉన్నాయి. ప్రజాళిక ఆరోగ్యంపై సంభాషణలను సాధారణీకరించడానికి పని చేయడం చాలా అవసరం, మరియు ఈ సెంటర్ ఆ ప్రయత్నంలో కీలక పాత్ర పోషించగలదు" అని అన్నారు. ఫోగ్సీ తెలంగాణ అధ్యక్షురాలు డాక్టర్ శాంతా కుమారి మాట్లాడుతూ, "ఫెర్టిలిటీ చికిత్సలో ఖర్చు ఒక ప్రధాన సమస్యగా ఉంది. నిపుణత మరియు ఖర్చు-సమర్థవంతమైన పరిష్కారాలను అందించగల ప్రాంతాల్లో విస్తరిస్తున్న సంస్థలను చూడటం ఉత్సాహకరంగా ఉంది, ఇది అనేక జంటలు తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంలో సహాయపడుతుంది" అని అన్నారు. ఇందిరా ఐవీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ నితిజ్ ముర్డియా మాట్లాడుతూ, "భారతదేశ ఆరోగ్య సంరక్షణ దృశ్యం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, రోగి-కేంద్రిత ఫెర్టిలిటీ సంరక్షణకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఇందిరా ఐవీఎఫ్‌లో, క్లినికల్ అద్భుతతను పారదర్శకత, సానుభూతి మరియు నమ్మకంతో సరిపోల్చే వాతావరణాలను సృష్టించడంపై మేము దృష్టి సారిస్తున్నాము. గచ్చిబౌలి సెంటర్ ఈ దృక్పథానికి ప్రతిబింబం, ఇది అందించే సమాజం యొక్క ప్రత్యేక అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది" అని అన్నారు. గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ మరియు ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, హైదరాబాద్ డాక్టర్ తృప్తి గణపతి మాట్లాడుతూ, "ఫెర్టిలిటీ సంరక్షణ ప్రాప్యతలో ఉన్న అంతరాన్ని పరిష్కరించడం అత్యవసరం, ఎందుకంటే చాలా మంది సరైన నిపుణులను సమయానికి చేరుకోవడంలో ఇంకా ఇబ్బంది పడుతున్నారు. గచ్చిబౌలిలోని మా కొత్త సెంటర్‌తో, ఈ విభాగాన్ని కలుపుతూ, నగరంలోని పెరుగుతున్న వైద్య పర్యావరణ వ్యవస్థలో నేరుగా ఆధునిక ప్రజాళిక సంరక్షణను తీసుకురావడమే మా లక్ష్యం" అని అన్నారు. గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ మరియు ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, గచ్చిబౌలి డాక్టర్ ఉదయ కిరణ్ బందారు మాట్లాడుతూ, "వయస్సు మరియు జీవనశైలి ప్రభావం నుండి అందుబాటులో ఉన్న చికిత్సా ఎంపికల వరకు, ఫెర్టిలిటీ గురించి వ్యక్తులను విద్యావంతులను చేయడం చికిత్సకు సమానంగా ముఖ్యం. గచ్చిబౌలి సెంటర్‌లో, రోగులకు వారి ఫెర్టిలిటీ సంరక్షణ గురించి సమాచారం ఆధారిత నిర్ణయాలు తీసుకునేలా స్పష్టమైన, శాస్త్రీయ ఆధారిత సమాచారాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిందుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర దారి, అంటరానితనం, విపలక్షాలపై అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమ వారం ఎమ్మెల్సీ ఎస్. రాంచందర్ రావు, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి ఆనందబాగ్, మల్లికార్జున్ నగర్, ఈస్ట్ ఆనందబాగ్, మౌలాలి కమాన్ చౌర స్తాలలోని అంబ ేద్కర్ విగ్రహాలకు పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, రామకృష్ణ, సోమ శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మౌలాలి కస్తూరిబా నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఏ ఖుద్దూస్, సిలుముల కృష్ణ, వంశీ ముదిరాజ్, బత్తిని నర్సింహా గౌడ్, సత్య నారాయణ, రవీందర్, విగ్రహ కమిటీ సభ్యు లు దుర్గేష్, సిలుముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కు బీఆర్ఎస్ నాయకులు ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నేతలతో కలిసి మౌలాలి కస్తూరిబానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాగ్యా నంద్ రావు, దుంబాల సత్తయ్య, ఆదినారాయణ, మహ్మద్ ఉస్మాన్, తోట నాగేష్, ఇబ్రహీం,బుద్ధి నర్సింగ్ రావు, వంశీ ముదిరాజ్, గౌలికర్ శైలేందర్, దినేష్ కుమార్, ఇరుగు బాల స్వామి,మదన్ మూర్తి, సత్య, రాందాసు నాగరాజు, జానీ సాగర్, జి.నాగరాజు, దుర్గేష్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ పురోగమనానికి అంబేద్కర్ పునాదులు వేశారు : మాధవరం కాంతారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారత దేశ పురోగమనానికి అంబేద్కర్ పునాదులు వేశారని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కెపిహెచ్బి డివిజన్ కన్వీనర్ గురుప్రసాద్, బాలాజీ నగర్ డివిజన్ వినోద్ కుమార్ గౌడ్ నర్వ పవన్ కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ బిజెపి కమిటీ సభ్యులు సంయుక్తంగా టెంపుల్ బస్ స్టాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఏసిబి శ్రీనివాస్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి మాదవరం కాంతారావు, విశేష అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 1000 మందికి అన్న అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కాంతారావ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో నాడు అంబేద్కర్ కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తుంటాయన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా బడుగు, బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదనే ఉద్దేశంతో, వారికి కచ్చితమైన భరోసాని, భవిష్యత్తుని ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ అన్నారు. నిత్య చైతన్యమూర్తి, కారణజన్ముడు బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ అని కాంతారావు అన్నారు. భారత రాజ్యాంగ శిల్పిగా పూజలు అందుకుంటున్న మహనీయులు అని కొనియాడారు. రాజ్యాంగంలో నాడు అంబేద్కర్ కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తుంటాయని అన్నారు.. భారతదేశంలో పుట్టిన ఒక గొప్ప మేధావిగా, మానవతా విలువలు మూర్తీభవించిన మహా మనిషిగా ప్రపంచం కొనియాడిన అంబేద్కర్ చూపిన మార్గంలోనే మనమంతా నడవాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకర రావు, పద్మయ్య , కుమార్, డాక్టర్ వంశీ , కట్ట నరసింహారావు ,నరేన్ , సత్యనారాయణ, రవి సుధా , మధు గౌడ్ , శిరీష , కళ్యాణ్ , ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి , పిడుగు శ్రీనివాస్ , వేణుగోపాల్ , ప్రేమ్ , సూరిబాబు, శేఖర్, కుమార్ స్వామి, రఘురామయ్య, ఎమ్మెస్ రెడ్డి , భగవంతు రెడ్డి , శ్రీను, రేణుక , ఓబయ్య, మహేష్, యాదవ్ రెడ్డి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు...ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మౌలాలి లోని ఆయన విగ్రహానికి టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజిక వర్గం కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, బీజేపీ నాయకులు గున్నాల లక్ష్మణ్ గౌడ్,టీడీపీ నాయకులు గుంటి భీమ్ రాజ్,రమేష్, ఇరు మళ్ల మల్లేష్, నర్సమ్మ, నాగమణి, విశాల, సుధాకర్, సుమన్, లక్ష్మ ణ్, ఈశ్వర్,రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, జై భీమ్ నాయకు లు దుర్గేష్, సిలుముల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంస్కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ

**- కూకట్ పల్లి వై జంక్షన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి సర్వే, శేరి సతీష్ రెడ్డి**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదిగొచ్చని మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే...ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా ఉండే మనుషుల్లో ఓ మహాత్ముడన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు దేశంలో ఒక వ్యవస్థ పని చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అడ్డగోలుగా విమర్శించడం సరికాదని, రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా



వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి. బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- కార్పొరేటర్ సునీత రాము యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాము యాదవ్ అన్నారు. గౌతంనగర్ డివి జన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, ఇందిరా నెహ్రు నగర్, మిర్జాలగూడలోని అంబేద్కర్ విగ్రహా లకు కార్పొరేటర్ పూల మాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ :అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత.. భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు ఏసీ నివాళులర్పించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని.. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త దళిత హక్కుల పోరాట యోధుడు అని అన్నారు. నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన లెక్కలేనన్నిసేవలను గౌరవించటానికి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత ఆందోళనలకు అంకితం చేశారని అన్నారు. దేశంలోని ప్రతీ పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డా. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని, మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అదిముల్ల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, రఘు నాథ్, నరసింహ యాదవ్, హేమంత్, శేఖర్ గజానంద్, మేకల నర్సింగ్ రావు, కృష్ణ వేణి, అనిల్, కట్టా నర్సింగ్ రావు, కలికోట శంకర్, రవి స్టీవెన్సన్, కర్కే నిఖిల్, టింకు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మౌలాలి భరత్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివి జన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ పూల మాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంక టేష్ యాదవ్, కాంగ్రెస్ సీని యర్ నాయకులు బి కే శ్రీనివాస్, అరుణ్ గౌడ్, వెంకన్న, కృష్ణ, సత్తన్న, రవి, మంద భాస్కర్, నర్సింగ్ రావు, షకీల్, ముక్తార్,సలీం, భీమ్ రాజ్, యూసుఫ్ బాయ్, జాన్ బీ, భాగ్య రాణి, పద్మ, సునీత ఖాసీంబి, పద్మావతి, కుమార్, ప్రేమ్,రాజేష్, రమేష్, యూత్ కాంగ్రె స్ మల్కాజ్గిరి వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, భాను, హరీష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోగల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ అధికారులు,కమీషన్ ఏజంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన దళితరత్న అవార్డు గ్రహీత చింతల మురళి దంపతులు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఈ.సి.ఐ.ఎల్. చౌరస్తాలోగల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి దళిత రత్నఅవార్డు గ్రహీత,మాల తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు మాజీ ఆర్గనైజర్ చింతల మురళి,సతీమణి చింతల జైశీలాలుకల్సి , అంబేద్కర్‌కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత వర్గాలు,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ అందించిన సేవలు వర్ణించలేనివని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.

# జవహర్‌నగర్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

★అంబేద్కర్‌నగర్ నుంచి బాలాజీనగర్ వరకు కొనసాగిన ర్యాలీ

★ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నామని వెంటనే వెనక్కి తీసుకోవాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ముస్లిం కమిటి ప్రతినిధులు డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో 313 ముస్లిం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్‌నగర్ మజీద్ నుంచి ప్రగతినగర్, చెన్నాపూర్ చౌరస్తా మీదుగా బాలాజీనగర్ దళిత భవన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వక్ఫ్ సవరణ బిల్లును నల్ల చట్టంగా పేర్కొంటూ నల్ల రిబ్బన్‌లను ధరించి ప్లకార్డులతో పాదచయాత్ర, బైక్ ర్యాలీ చేపట్టారు. అన ంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాలులర్పించారు. ఈసందర్బంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ...వక్ఫ్ బోర్డు చట్ట సరవణ అప్రజాస్వా మికమన్నారు. కేంద్రం చట్ట సవరణ పేరుతో చట్టబద్ద రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహ వక్ఫ్ ఆస్తులను ఆక్రమంగా స్వాదీనం చేసుకోవడం కరెక్టుకాదన్నారు. కార్పోరేట్ సంస్థలకు కట్టబెంటేందుకు ప్రధాని నరేంద్ర మోడి చేస్తున్న కుట్రని ఆరోపించారు. చట్ట సవరణ బిల్లువల్ల మత స్వేచ్చకు భంగం కలిగించేలా ఉన్నాయని మండ్డిపడ్డారు. వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ఈకుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రాణాలకు తెగించైనా పోరాడుతామని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో 313 ముస్లిం యూత్ అసోసియేషన్ కమిటి సభ్యులు, రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్, పారుఖ్, ఆహ్మద్ పాషా, సాదిక్, ఖాసీం, ఉమర్, అబ్బు, మోహినుద్దీన్, మతిన్, నహీం, అబ్దుల్ , యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## టీఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ పాల్గొని ప్రత్యేకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్‌కుమార్,కార్యదర్శి కె. శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,కోశాధికారి జె.బాల్‌రాజ్‌తోపాటు బి.శంకర్,ముఖీమ్, వహీద్, ఖాదర్,ధన్‌రాజ్,నరేందర్,టి.రాజు,మహేందర్, వరప్రసాద్,రాజ్‌కుమార్, సత్య నారాయణ, హరీష్,రాంచందర్,కృష్ణ, పురుషోత్తం,హనుమంతు పాల్గొన్నారు.

## భారతీయులందరికీ గర్వకారణం : కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



సనత్ నగర్, మేజర్ న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి దార్శనీకులు భారత దేశంలో పుట్టడం భారతీయులందరికీ గర్వకారణమని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. డివిజనులోని సుభాష్ నగర్ లో సోమవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు కార్పొరేటర్ హాజరై ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ నాయకత్వంలో నిర్మితమైన భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు.ప్రాంత, భాష, వర్గ, వర్ణ, లింగ భేదాలకు తావు లేకుండా ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితాన్ని జీవించే హక్కును కల్పించిందన్నారు.అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం పాటుపడడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యతని తెలిపారు.నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఫాజిల్, సీనియర్ నాయకులు ఖలీల్ బేగ్, సుభాష్ నగర్ కాలనీవాసులు రామకృష్ణ, దాసు గౌడ్, షమీముల్లా, మానయ్య తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్..అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్పీఆర్‌హిల్స్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం దేశ పురోగతికి, ప్రజల సంక్షేమానికి అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేస్తు అంబేద్కర్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లియాకత్ అలీ, ఆ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్.. డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బండపల్లి భవాని శంకర్ ఆ పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్‌పీఆర్‌హిల్స్ రెండు బొమ్మల వద్ద సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సువర్ణమ్మ, యాదయ్య, మలాకీ, సాయి సూరజ్, సుందర్, రాంబాబు, బాబా, దేవేందర్, శ్రీనివాస్, ప్రసాద్, విజయ్, రవి, యేసు, సాబన్న, బాలస్వామి, సామ్సన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డా. అంబేద్కర్

### రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాతగా, భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొని బడుగు బలహీనవర్గాల ప్రజల్లోవెలుగులు నింపిన అంబే ద్కర్‌కు సముచిత గౌరవం దక్కేలా చేయడంతో పాటు ఆయన ఆశయాలకు అనుగుణంగా నరేంద్రమోఢీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రోగుల కోసం మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ మెగా రక్త దాన శిబిరం

ముఖ్య అతిధిగా పాల్గొన్న హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి బి. చంద్రకుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా రోగుల కోసం రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బండలేమూర్ లో నిర్వహించిన ఈ రక్త దాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి బి. చంద్రకుమార్ పాల్గొని తలసేమియా రోగుల కోసం మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. రక్తదానం చేసిన ఎసిపి రాజు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసే వారు చాలా అరుదుగా ఉంటారని అలాంటిది సంస్థను ఏర్పాటు చేసి సొంత డబ్బులతో ప్రజలకు సేవచేయడం చాలా మంచి విషయమని, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ చాలా అభినందనీయులని కొనియాడారు. నిర్వాహకులు చేపూరి శంకర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు, సొసైటీ సభ్యులు చేపూరి సునీత, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. యాదగిరి, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ జనార్ధన్, రత్నకుమారి, శివ, సూర్య, బండలేమూర్ యువత పాల్గొన్నారు.

## హస్తినాపురం సెంట్రల్‌లో ఘనంగా డా. అంబేద్కర్ జయంతి వేడుకలు

- వివక్ష లేని సమా సమాజం కోసం ముందుకు సాగుదాం
- అందరికి ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడుదాం
- కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సెంట్రల్‌లో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, వివిద పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఉత్సవ కమిటి చైర్మన్, కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ కళలు గన్న అవాంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అందరికి ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అపుడే అంబేద్కర్ ఆశించిన సమ సమాజ స్థాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ వెంకటేష్, శేఖర్, యోగేష్ యాదవ్, సాయికుమార్ సూర్యవంశీ, చేపూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.